షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 324 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 10 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 324 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 10 October 2024 PAGES : 8 PRICE : 5/-



## దుష్టసంప్రదాయాన్ని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది

- రెడ్‌బుక్‌ను మేయింటెనెన్స్ చేయడం కష్టమైనా పని కాదు
- వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు..
- గుడ్ బుక్‌ను మేయింటెనెన్స్ చేస్తాం
- మంచి పనులు చేసే వారి పేర్లను వివరాలను నమోదు చేసుకుంటాం
- కూటమి నాయకులు కొత్త సంప్రదాయాలకు నాంది పలుకుతున్నారు
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు వస్తుంటాయి
- కష్టాల నుంచి హీరోలు, నాయకులు పుడుతుంటారు
- తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది

**అమరావతి**

ఏపీ మాజీ సీఎం , వైసీపీ నేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్‌బుక్‌ను మేయింటెనెన్స్ చేయడం కష్టమైనా పని కాదని అయితే తాము గుడ్ బుక్ ను పెట్టి మంచి పనులు చేసే వారి పేర్లను వివరాలను నమోదు చేసుకుంటామని - మిగతా3లో

# త్వరలోనే నదులను అనుసంధానం చేస్తాం

- అమ్మవారిని దర్శించుకోవడం నా అదృష్టం
- తిరుపతి తరవాత రెండో అతిపెద్ద దేవాలయం దుర్గగుడి
- దేవాలయాల్లో పవిత్రతను కాపాడుకోవడం అందరి బాధ్యత
- ఈసారి ఉత్సవ కమిటీ కాకుండా సేవ కమిటీ వేశాం
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న చంద్రబాబు





**విజయవాడ**

రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సతీసమేతంగా దుర్గమ్మకు సీఎం పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారి దర్శనానంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. అమ్మవారి జన్మనక్షత్రం అయిన ఈ రోజు అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు పెట్టడం ఆనవాయితీ అని చెప్పుకొచ్చారు. తిరుపతి తరవాత రెండో అతిపెద్ద దేవాలయం దుర్గగుడి అని తెలిపారు. దేవాలయాల్లో పవిత్రతను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈసారి ఉత్సవ కమిటీ కాకుండా సేవ కమిటీ వేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిన్నటి వరకు 5,85,651 భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. 67931 మంది భక్తులు ఈ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకూ అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. దసరాకు దేవాదాయశాఖ - మిగతా3లో



## దేశాన్ని కులాల వారీగా కాంగ్రెస్ విభజిస్తోంది

- ప్రధాని మోదీ ఘాటు వ్యాఖ్యలు..
- హిందువుల మధ్య చిచ్చుపెట్టి తగాదాలు సృష్టించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటోంది
- 'సర్వజన్ హితయే, సర్వజన్ సుఖయే' అనే సనాతన భావాన్ని విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు
- హిందూ సమాజాన్ని విభజించి తమ గెలుపు ఫార్ములాగా మార్చుకోవడమే కాంగ్రెస్ రాజకీయ ఎజెండా

## బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- కూతురు ఆద్యతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న జనసేనాని
- ఆయనతో పాటు దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్
- మూలా నక్షత్రం కావడంతో సరస్వతీదేవీ అలంకారంలో అమ్మవారు





## ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం

- గరీబ్ కల్యాణ్ యోజనలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీకి కేంద్ర కేబినెట్ ఆమోదం
- దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పీఎం పోషన్ కార్యక్రమానికి శ్రీకారం

# కాలుష్య కోరల నుంచి సమాజాన్ని రక్షిద్దాం

- వారి సలహాలు రాష్ట్రాభివృద్ధికి ఎంతో అవసరం: పవన్ కల్యాణ్
- విజయవాడలో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే అంశంపై సదస్సు
- కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమన్న జనసేనాని
- నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరమని వ్యాఖ్య



**విజయవాడ**

పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే అంశంపై విజయవాడలో నిర్వహించిన సదస్సులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. "నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం. మేం చెప్పడానికి కాదు, వినేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. రోజురోజుకీ కాలుష్యం పెరుగుతోంది. ఒక్కోసారి భవిష్యత్తు ఎలా ఉంటుందా అని భయమేస్తోంది" అని పవన్ అన్నారు. కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమని పవన్ తెలిపారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరి సలహాలు, సూచనలు అవసరమని పేర్కొన్నారు. సరైన నిర్ణయంతోనే మంచి ఫలితాలు సాధ్యమని పవన్ పేర్కొన్నారు పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణపై పొల్యూషన్ కంట్రోల్ - మిగతా3లో

## ఫేసు టు ఫేస్ కూర్చుందాం రండి..



- వైసీపీకి అనిత సవాల్
- "వరద సాయంపై చర్చించడానికి మేం సిద్ధం
- వైసీపీ నుంచి చర్చకు ఎవరైనా వస్తారా..?
- ఎన్టీఆర్ జిల్లాలో రూ. 92 కోట్లు మాత్రమే ఆహారం కోసం ఖర్చు చేశాం
- వరద సాయం కింద ఎన్టీఆర్ జిల్లాకు విడుదల చేసిందే రూ. 139 కోట్లు
- అంతకు మించి అవినీతి జరిగిందని ఎలా చెబుతారు..?"

**అమరావతి**

వరద సహాయానికి సంబంధించి సాక్షి పత్రికలో వచ్చిన వార్తలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరద సహాయంపై సాక్షి - మిగతా3లో



## కాంగ్రెస్‌కి అతివిశ్వాసం మితిమీరింది

- ఢిల్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ : ఆప్
- హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్
- ఈ అనూహ్య ఫలితాలతో ఆ పార్టీలో అంతర్మథనం

## ఏపీలో మద్యం దుకాణాల దరఖాస్తు గడువు పెంపు

- ఈ నెల 11 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ
- 14న లాటరీ విధానంలో డ్రా
- 16 నుంచి దుకాణాల కేటాయింపు

**అమరావతి**

కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చిన ఏపీలోని కూటమి ప్రభుత్వం కొత్త మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. మద్యం షాపులు దక్కించుకోవాలనుకునే ఆశావహులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. దరఖాస్తు గడువును పొడిగించింది. ఈ మేరకు ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. టెండర్ల షెడ్యూల్ గడువు పెంచాలని కోరుతూ వివిధ జిల్లాల్లో ఉన్న దరఖాస్తుదారుల నుంచి పెద్ద ఎత్తున్న అభ్యర్థనలు రావడంతో ఎక్సైజ్ అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి - మిగతా3లో



# కాలుష్య కోరల నుంచి సమాజాన్ని రక్షిద్దాం

-మొదటిపేజీ తరువాయి

బోర్డు ఆధ్వర్యంలో విజయవాడలో వర్కుషాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు నిపుణులు, మేధావులు, ఎన్జీవోల సూచనలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ వర్కుషాపు ద్వారా పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ రెండు అంశాలపై వేసే అడుగులపై అందరికీ స్పష్టత వస్తుందన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఎంతవరకు కాలుష్యాన్ని నియంత్రించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు.

**పెరుగుతున్న కాలుష్యంపై ఆందోళన...**

"పీసీబీ ఛైర్మన్‌కు నా ఆలోచన చెప్పిన వెంటనే.. ఈ వర్కుషాపును ఏర్పాటు చేశారు. అన్ని రంగాల నిపుణులు, ఎన్జీవోలను ఆహ్వానించడం అభినందనీయం. నేను పర్యావరణ ప్రేమికుడిని.. ప్రకృతి బాగుండాలని కోరుకునే వ్యక్తిని.. ప్రకృతి ప్రేమికులు ఎంత తపన పడతారో నాకు తెలుసు. భూమి మీద కనీస బాధ్యత లేకుండా మనం జీవనం సాగిస్తున్నాం. భూమిని మనం సొంతం చేసుకోవడం కాదు.. భూమే ఏదొకనాటికి మనలను సొంతం చేసుకుంటుంది. 974 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉంది.. దానిని అభివృద్ధి చేయాలి. పర్యావరణ సమతుల్యత దెబ్బ తినకుండా.. పరిశ్రమల ఏర్పాటు కావాలి. భవిష్యత్ తరాల కోసం.. మనమంతా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలి. జల, వాయి కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి" అని పిలుపునిచ్చారు.



**ప్రత్యేక దృష్టి...**

"ఈ వర్కుషాపుకు వచ్చిన నిపుణులు సలహాలతో సమాజానికి మరింత మేలు జరగాలనేది నా ఆకాంక్ష. మీ అనుభవం, మీ మేధస్సు ఈ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడాలి. విపరీతంగా కాలుష్యం పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. కాలుష్య కోరల నుంచి సమాజాన్ని రక్షించడంలో మీరంతా పాత్రధారులు కావాలి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంటే.. పరిశ్రమల యాజమాన్యాలలో అపోహలు ఉన్నాయి. ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెడతారనే అభద్రత పీసీబీపై ఉంది. దీంతో ఆ తర్వాత పాలకులు పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యాన్ని పట్టించుకోవడం మానేశారు. ఇక నుంచి పరిశ్రమల ఏర్పాటు, కాలుష్యం నివారణ రెండు అంశాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాం. మీ అమూల్యమైన సలహాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని నా విజ్ఞప్తి" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

**పరిశ్రమలతో పాటు ప్రజల ఆరోగ్యమూ ముఖ్యమే: కృష్ణయ్య**

ఈ వర్క్‌షాప్‌లో రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్య, ఐఏఎస్ జీ. అనంత రాము, వ్యర్థ పదార్థాల నిర్వహణలో పర్యావరణ సవాళ్లపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జి. చంద్రుడు ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. "పరిశ్రమల అభివృద్ధితో పాటు, కాలుష్య నియంత్రణ కూడా అరికట్టేలా భాగస్వామ్యుల అభిప్రాయాలను తీసుకునేందుకు ఈ వర్కుషాపు. ప్రజల భాగస్వామ్యంతో సూచనలు, సలహాలతో ముందుకు సాగాలని భావిస్తున్నాం. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్‌లో పరిశ్రమల ఏర్పాటు చేస్తూనే కాలుష్యాన్ని ఎలా నివారించాలనే దానిపైనా ఆలోచన చేస్తున్నాం. స్వచ్ఛంధ సంస్థలు కూడా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. వారి సలహాలు కూడా తీసుకుని, కాలుష్య నియంత్రణకు కృషి చేసేలా ముందుకు సాగుతాం. ఈ వర్కుషాపులో తమ విలువైన సూచనలు చేసేందుకు నిపుణులు కూడా అనేక మంది వచ్చారు. జల కాలుష్యం, వాయి కాలుష్యం నివారించేందుకు పర్యావరణ చట్టం తీసుకు వచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత పరిశ్రమలు ఎక్కువుగా తెలంగాణాలోనే ఉండిపోయాయి. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక ప్రగతి సాధించాలన్నా పరిశ్రమలు, అనుబంధ సంస్థలు అవసరం. కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటుకు అందరూ కృషి చేయాలి. పరిశ్రమల ఏర్పాటు ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. అందరి అభిప్రాయాలు ఆలోచనలు పంచుకుని.. పరిశ్రమల ఏర్పాటుతో పాటు, కాలుష్య నివారణ లక్ష్యంగా పని చేయాలి" అని కృష్ణయ్య వెల్లడించారు.

# దుష్టసంప్రదాయాన్ని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు పూర్తి భరోసా ఇవ్వాలని భావించామని అధికార దుర్వినియోగంతో కార్యకర్తలకు నష్టం చేస్తున్నప్పుడు కచ్చితంగా భరోసా ఇవ్వానలని.. ఆ ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో బుధవారం మంగళగిరి వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత మంచి చేసిన వారి పేర్లను గుర్తు చేసుకుని వారికి అండగా ఉంటూ పదోన్నతులు కల్పిస్తామని పేర్కొన్నారు. కూటమి నాయకులు కొత్త సంప్రదాయాలకు నాంది పలుకుతున్నారని రెడ్‌బుక్ గురించి వ్యాఖ్యనించారు. చంద్రబాబు చేసేవన్ని మోసాలు, అబద్దాలేనని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు వస్తుంటాయి. కష్టాల నుంచి హీరోలు, నాయకులు పుడుతుంటారని అన్నారు. తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని , కాలర్ ఎగురేసుకునేలా పనులు చేద్దామని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. పార్టీ బలమైన



నిర్మాణం జరుగాలంటే నియోజకవర్గం, గ్రామ, బూత్ స్థాయి నుంచి బలంగా ఉండాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఢీ అంటే ఢీ అనేలా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**నేను చేయొద్దని చెప్పినా...**

రెడ్‌బుక్ అనేది ఏమైనా పెద్దపనా.. ఎప్పుడూ లేని దుష్టసంప్రదాయాన్ని చంద్రబాబు ప్రభుత్వం తీసుకు వచ్చిందని విమర్శించారు. "ఇప్పుడు నేను చేయొద్దని చెప్పినా మా వాళ్లు కూడా బుక్స్ మెయింటెన్ చేయడం మొదలుపెడుతున్నారు. అన్యాయం చేసేవారి పేర్లను, అలాంటి అధికారుల పేర్లను రాసుకుంటున్నారు. అదే సమయంలో మేం గుడ్‌బుక్ కూడా రాసుకోవడం మొదలుపెట్టాం" అని అన్నారు. పార్టీకి మంచి చేసిన వారిని, కష్టపడే వారి పేర్లను కూడా రాసుకుంటున్నామని వారికి తప్పకుండా అవకాశాలు, ప్రమోషన్లు ఉంటాయన్నారు.

**మనం ముందడుగు వేశాం..**

" పార్టీ పరంగా కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నాం. అనేక సంక్షోభాలను ఎదుర్కొన్నాం. కోవిడ్ లాంటి మహా సంక్షోభాన్ని ఎదుర్కొన్నాం. ఇప్పుడు పరిస్థితులు ఏంటో మీరు చూడండి. ప్రతి అంశంలోనూ తిరోగమనం కనిపిస్తోంది. వివక్ష, పక్షపాతం కనిపిస్తున్నాయి. ప్రతి ఇంట్లోనూ దీనిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయి. కష్టాలనుంచే నాయకులు పుడతారు. నన్ను16 నెలలు జైల్లో పెట్టి తీవ్రంగా వేధించారు. అయినా ప్రజల ఆశీస్సులతో మనం ముందడుగు వేశాం" అని పార్టీ నేతల సమావేశంలో జగన్ పేర్కొన్నారు.

# సంక్షేమానికే పెద్ద పీట
# చంద్రబాబు పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్...

**అమరావతి :** చంద్రబాబు అంటే ఒక విజినరీ..చంద్రబాబు అంటే అభివృద్ధికి చిరునామా..చంద్రబాబు అంటే ఒక పక్కా ప్రణాళిక..ఇలా చంద్రబాబు గురించి చాలా రకాలుగా చెప్పుకోవచ్చు.ఒక రాజకీయ పార్టీ నాయకుడికి అనేక పార్శ్యాలు ఉంటాయి.చంద్రబాబులో సైతం అవి వెతకవచ్చు.కానీ ఆయన మాత్రం ఒక పాలనా దక్షుడు.ఈ విషయాన్ని ప్రత్యర్థులే ఒప్పుకుంటారు.24 గంటల్లో 16 గంటలపాటు ప్రజల కోసమే పనిచేసే నాయకుడు చంద్రబాబు. తాను పనిచేయడమే కాదు అందరూ పని చేస్తేన..మంచి ఫలితాలు వస్తాయని భావిస్తారు.ఈ క్రమంలోనే ఆయనకు వ్యతిరేకించిన వారు ఎక్కువయ్యారు. ఆ విషయాన్ని పక్కన పెడితే..ప్రజలు ఎంతో నమ్మకంతో ఈసారి ఆయనను గెలిపించారు.ఈ రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.ఆయన పాలన వంద రోజులు దాటింది. నాలుగు నెలలకు సమీపిస్తోంది. అందుకే చంద్రబాబు నవ పాలన ఎలా ఉందన్న విషయం ఇప్పుడు ఆసక్తిగా మారింది. నాలుగు మాసాల్లో చంద్రబాబు తీసుకున్న కీలక నిర్ణయాల పైన చర్చ సాగుతోంది. పనిచేయాలంటే యంత్రాంగం ముఖ్యం. అందుకే పాలన యంత్రాంగం పై ఫోకస్ పెట్టారు చంద్రబాబు. ఐఏఎస్ ల నుంచి ఐపీఎస్ ల వరకు అందర్నీ మార్చేశారు. కూటమి సర్కార్ లక్ష్యాలను సాధించే వారికి, మనసెరిగి పనిచేసే వారికి పెద్ద పీట వేశారు. అదే సమయంలో గత వైసిపి సర్కారు ప్రాధాన్యాలను వదిలిపెట్టని వారిని దూరంగా ఉంచారు. తద్వారా పాలన యంత్రాంగం పై చంద్రబాబు తనదైన ముద్ర వేశారు. సంక్షేమంతో పాటు అభివృద్ధినిసమ ప్రాధాన్యమిస్తున్నారు.రాష్ట్రానికి పెట్టుబడులు సమీకరించడం,యువతకు అవకాశాలు కల్పించడం విషయంలో దూకుడుగా ముందడుగు వేస్తున్నారు. వైసిపి దెబ్బతో దూరమైన కంపెనీలను తిరిగి తెచ్చేందుకు శతభితాల ప్రయత్నిస్తున్నారు.ఐదేళ్ల వైసిపి పాలనలో రాజధానిలేని రాష్ట్రంగా మిగిలింది ఏపీ.అందుకే అమరావతి రాజధాని నిర్మాణంపై దృష్టి పెట్టారు చంద్రబాబు.కేంద్రం




నుంచి నిధులు పొందగలిగారు.అదే సమయంలో వైసీపీ విధానాలతో అమరావతి నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలను, సంస్థలను తిరిగి తెచ్చే ప్రయత్నంలో ఉన్నారు. ఇందులో చాలావరకు సక్సెస్ అయ్యారు కూడా.పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కంపెనీలను ఆహ్వానిస్తున్నారు.యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టారు.ఒకవైపు ప్రభుత్వ కొలువులు, మరోవైపు ప్రైవేటు ఉద్యోగాలు పొందే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు.సంక్షేమంలో కూడా కీలక అడుగులు వేయగలిగారు.పింఛన్ల పెంపుతో పాటు బకాయిలను సైతం అందించగలిగారు.ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులకు జీతాల సమస్య లేకుండా చేయగలిగారు.రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారు.15 రూపాయలకే పేదవాడి ఆహార అవసరాన్ని తీర్చగలిగారు.దీపావళి నుంచి గ్యాస్ సిలిండర్లు అందించేందుకు సిద్ధపడుతున్నారు.ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంపై సన్నాహాలు చేస్తున్నారు.రైతులకు సాగు పెట్టుబడి,పిల్లలు చదువుకునేందుకు ప్రోత్సాహం వంటి మంచి విషయాల్లో సైతం సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారు.మొత్తంగా నాలుగు మాసాల నవ పాలనలో చంద్రబాబుకు మంచి మార్కులు పడుతున్నాయి.

## ఏపీలో మద్యం దుకాణాల దరఖాస్తు గడువు పెంపు

-మొదటిపేజీ తరువాయి

తీసుకెళ్లారు. దీంతో సర్కార్ షెడ్యూల్‌ను మార్చింది. 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించి, 14న మద్యం షాపులకు లాటరీ విధానంలో డ్రా తీసి, 16 నుంచి దుకాణాలను కేటాయిస్తామని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 3,396 మద్యం దుకాణాలకు గాను మంగళవారం రాత్రి వరకు 41,348 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. తద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 826.96 కోట్ల ఆదాయం వచ్చినట్టు సమాచారం. ఒక్కో దరఖాస్తుకు నాన్-రిఫండబుల్ కింద రూ. 2 లక్షలు చెల్లించాలన్న విషయం తెలిసిందే.

## బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కుమార్తె ఆద్యతో కలిసి బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయం వద్ద పవన్‌కు స్వాగతం పలికిన అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఉప ముఖ్యమంత్రితో పాటు హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్ కూడా దుర్గమ్మను దర్శించుకున్నారు. ఇవాళ మూలా నక్షత్రం కావడంతో సరస్వతీదేవీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.

## త్వరలోనే నదులను అనుసంధానం చేస్తాం



-మొదటిపేజీ తరువాయి

తరుపున ఏర్పాట్లు బాగా చేశారన్నారు. ఈసారి దసరాలో సామాన్య భక్తులకు పెద్దపీట వేశామని తెలిపారు. ఎప్పుడూ ఊహించని విధంగా కృష్ణానదికి వరద వచ్చిందన్నారు. త్వరలోనే అమరావతి, పోలవరం, నదుల అనుసంధానం ఉంటుందని.. అమ్మ దయ వలన త్వరలో పూర్తి చేయాలని దుర్గమ్మను కోరినట్లు చెప్పారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తులకు లడ్డు ప్రసాదం ఉచితంగా ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

కాగా.. బుధవారం దుర్గమ్మ ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అర్చకులు , దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చిన్నరాజగోపురం వద్ద సీఎం చంద్రబాబు తలకు ఆలయ అర్చకులు పరివేష్టం చుట్టారు. ఆపై మేళతాళాల నడుమ ప్రభుత్వం తరపున దుర్గమ్మకు సతీసమేతంగా సీఎం పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం సరస్వతీ అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అంతకుముందుకు ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఇటీవల వర్షాలకు ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పరిసరాల్లో దెబ్బతిన్న ప్రాంతాలు, పునరుద్ధరణ తర్వాత ఫోటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. సీఎం చంద్రబాబుతో పాటు దుర్గమ్మను మంత్రులు నారాలోకేష్, ఎంపీ కేశినేని చిన్ని, మంత్రులు కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే సుజన చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు, ఆలయ ఈఓ కేఎస్ రామారావు, దేవాదాయ శాఖ అధికారులు దర్శించుకున్నారు.

## ఫేసు టు ఫేస్ కూర్చుందాం రండి..

-మొదటిపేజీ తరువాయి

పత్రికలో ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. వరద సాయంపై చర్చకు రావాలంటూ వైసీపీకి హోంమంత్రి సవాల్ విసిరారు. సొంత పత్రికల్లో కాదు ఫేస్ టు ఫేస్ కూర్చుందామని ఛాలెంజ్ చేశారు. "వరద సాయంపై చర్చించడానికి మేం సిద్ధం.. వైసీపీ నుంచి చర్చకు ఎవరైనా వస్తారా..? ఎన్టీఆర్ జిల్లాలో రూ. 92 కోట్లు మాత్రమే ఆహారం కోసం ఖర్చు చేశాం. వరద సాయం కింద ఎన్టీఆర్ జిల్లాకు విడుదల చేసిందే రూ. 139 కోట్లు. అంతకు మించి అవినీతి జరిగిందని ఎలా చెబుతారు..?" అంటూ ప్రశ్నించారు. వరద సాయం అందించడమే కాకుండా.. బుడమేరు గండ్లను పూడ్చేలా మంత్రులకు బాధ్యతలు అప్పజెప్పారన్నారు. వరద సమయంలో దాదాపు పదిరోజుల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టరేట్‌లో మకాం వేసి రాష్ట్రంలో ఉన్న వరద ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షించారని.. అంతేకాకుండా వార్డులకు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించారని తెలిపారు. ప్రతి చిన్న అంశాన్ని పట్టించుకున్న చంద్రబాబు లాంటి నాయకుడు ఎవరైనా ఉంటారా అని అడిగారు. ఖాజానా ఖాళీ చేసేసి.. అవినీతి ఖాజానా అంటారా అంటూ మండిపడ్డారు. ఖాజానాలో సొమ్ముని తన జమానాలోనే జగన్ జమ చేసేసుకున్నారు అంటూ విరుచుకుపడ్డారు. ఎగ్ పఫ్‌లకు జగన్ హయాంలో ఖర్చు పెట్టినట్టు కాదని.. కూటమి ప్రభుత్వంలో ప్రజల కోసమే ఖర్చు పెడతామని స్పష్టం చేశారు. గ్యాస్ స్టవ్వులు కూడా బాగు చేయించిన సీఎం ఎవరైనా ఉంటారా అని ప్రశ్నించారు.

సీఎంగా ఉన్నప్పుడు జగన్ హెలీకాప్టరులో వెళ్లేవారని.. కానీ చంద్రబాబు జేసీబీల్లో పర్యటించారన్నారు. నీట మునిగిన ప్రతి ఇంటిని కడిగించారని తెలిపారు. జగన్‌ది అంతా ఫేక్ బతుకు.. ఎందుకీ బతుకు అంటూ మండిపడ్డారు. 11 సీట్లు వచ్చేసరికి జగనుకు చిప్ పోయినట్టుంది అంటూ విమర్శించారు. పుంగనూరులో ఓ అమ్మాయిని చంపేస్తే.. నలుగురు రేప్ చేసి చంపేశారని వైసీపీ ప్రచారం చేస్తోందని అన్నారు. తాను చేసే అవినీతే అందరూ చేసేస్తారనే భ్రమలో జగన్ ఉన్నారన్నారు. "మేం పేరు కోసం కాదు.. ప్రజల కోసం పని చేశాం. ప్రజల కోసం పని చేస్తే.. పేరు ఆటోమేటిగ్గా వస్తుంది. అధికారిక చిహ్నాలను దుర్వినియోగం చేస్తున్నారు.. చర్యలు తీసుకుంటాం. రంగులకు.. సర్వే రాళ్లకు, ఎగ్ పఫ్‌ల కోసం వందల కోట్లు ఖర్చు పెట్టిన వాళ్లా మా గురించి మాట్లాడేది..? అంటూ హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు వచ్చే సమయంలో కూడా భక్తులకు దర్శనాన్ని ఆపబోము: అనిత

**కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న అనిత**

**భవానీలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తామని వెల్లడి**

**పవన్ వచ్చిన సమయంలో భక్తులకు ఎలాంటి ఆటంకం కలగలేదన్న హోంమంత్రి**

మూలా నక్షత్రం సందర్భంగా విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నానని... ఇంద్రకీలాద్రిపై అన్ని ఏర్పాట్లను పరిశీలించానని ఏపీ హోంమంత్రి అనిత తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో ఉన్న భక్తులతో కూడా మాట్లాడానని... ఏర్పాట్లన్నీ బాగున్నాయని అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారని చెప్పారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా అంతరాలయ దర్శనాన్ని ఈరోజు నిలిపివేశామని తెలిపారు. సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని ఈరోజు అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భవానీ మాల వేసుకున్న భక్తులకు ప్రత్యేకమైన క్యూలైన్ ఏర్పాటు చేయబోతున్నామని అనిత తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 10.10.24 గురువారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పోలీసు స్పోర్ట్స్ క్యాంప్ ఇన్‌డోర్ హాల్ ప్రారంభం

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 9)**

పోలీసు స్పోర్ట్స్ క్యాంప్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఇన్ డోర్ హాల్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రారంభించారు. ఒంగోల్ పోలీస్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ నందు పోలీసు జూడో క్లస్టర్ లోని తైక్వాండో, కరాటే ,పెంచాక్ సిలాట్ గేమ్స్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఇన్ డోర్ హాల్ ను బుధవారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ క్యాంప్ నందు వివిధ జిల్లాల నుంచి పోలీసు క్రీడాకారులు శిక్షణ తీసుకుంటున్నారు. శిక్షణ నిమిత్తం కావలిసిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అస్సాంలో జరిగిన 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ -2024 జాతీయస్థాయి పోటీల్లో ఏపీ పోలీస్ శాఖ నుండి ప్రాతినిధ్యం వహించి తొమ్మిది పతాకలు సాధించటం గొప్ప విషయమని వారిని అభినందించారు. జాతీయ స్థాయి జరిగే పోటీల కోసం ప్రకాశం జిల్లా డిటిసి నందు అద్భుతంగా శిక్షణ పొందుతున్న తైక్వాండో, కరాటే మరియు పెంచాక్ సిలాత్ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. రానున్న పోటీలలో సత్తా చాటి రాష్ట్ర (తరువాయి 4లో...)

# ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయడమే ప్రభుత్వం ఉద్దేశ్యం

## మీడియా సమావేశంలో

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, అక్టోబర్ 9)**





ప్రజలకు ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని, అందులో భాగంగా జిల్లా ప్రజలకు ఇసుకను అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్లో జిల్లాలో ఇసుక లభ్యత, సరఫరా, మద్యం పాలసీ పై జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జులై 8 నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ ను తీసుకొని రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో జులై 8వ తేదీ నుండి 62, 291 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచిత ఇసుక పాలసీ కింద ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు కు మన జిల్లలో ఇసుక స్టాక్ పాయింట్స్ లేవని, జిల్లాకు అవసరమైన ఇసుకను నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాల్లోని ఇసుక స్టాక్ పాయింట్స్ నుండి సరఫరా జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రకాశం జిల్లాలో స్థానిక అవసరాల కోసం మొత్తం 285 వాగులు మరియు వంకలను గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన వాగులు, వంకల నుండి సమీపంలోని గ్రామాల ప్రజలు తమ సొంత గృహ నిర్మాణాల అవసరాలకు వాడుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా చట్టబద్ధమైన అనుమతులు పొంది పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు సంబంధిత వ్యక్తులు దరకాస్తు జిల్లా స్థాయి సాండ్ కమిటీకి చేసుకుంటే పరిశీలించి అనుమతి ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రానున్న రోజుల్లో అనుమతి ఇచ్చిన పట్టా భూముల ఇసుక రీచ్ ల నుండి ఇసుక రవాణా చేసుకోవచ్చునన్నారు. ఏపి శాండ్ పోర్టల్‌లో ఇసుక బుక్ చేసుకున్న వారు సొంత వాహనం ద్వారా ఇసుక తీసుకెళ్లవచ్చని లేదంటే పోర్టల్‌లోనే ట్రాన్స్‌పోర్టు సౌకర్యం కూడా ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఈ నెల అక్టోబర్ నుండి 2025 మార్చి వరకు జిల్లాలో 4.36 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరమని అంచనా వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రకాశం జిల్లాకు దగ్గరలోని నెల్లూరు జిల్లాలోని కరేడు మరియు దప్పలంపాడు రెండు డిసిల్టేషన్ పాయింట్స్ నుండి 2,26,108 మెట్రిక్ టన్నుల ఇసుక అక్టోబర్ 15 తేదీ నుండి జిల్లాకు అందుబాటులోకి రానున్నదని కలెక్టర్ వివరించారు. అదే విధంగా కడప జిల్లాలో అక్టోబర్ 15 నుండి 10 ఇసుక ఓపెన్ రీచ్ లు ప్రారంభం కానున్న నేపద్యంలో కడప జిల్లా నుండి కుడా 693750 మెట్రిక్ టన్నుల ఇసుక (తరువాయి 4లో...)

# మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పలువురు నివాళి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 9)**

మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ మాగుంట పార్వతమ్మ పెద్దకర్మ సందర్భంగా నెల్లూరులోని మాగుంట నివాసంలో మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, తాతా ప్రసాద్, అయినాబత్తిన ఘనశ్యాం, మంత్రి శ్రీనివాసరావు, కండే శ్రీనివాసరావు, పలువురు నాయకులు నివాళులర్పించి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, మాగుంట కుటుంబాన్ని పరామర్శించారు. (తరువాయి 4లో...)





# బిపిసిఎల్ కందుకూరు నియోజకవర్గంలో నిర్మించడం పై కేంద్ర ప్రభుత్వం, ఏపి ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు

## కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 9)**

ప్రతిష్టాత్మక బిపిసిఎల్‌ను కందుకూరు నియోజకవర్గ పరిధిలో నిర్మించనున్న కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో రూ.65 వేల కోట్ల భారీ పెట్టుబడులతో బీపీసీఎల్ (భారత పెట్రోలియం కెమికల్స్ లిమిటెడ్) కర్మాగారాన్ని రామాయపట్నం పోర్టు వద్ద ఏర్పాటు చేయనున్న తరుణంలో, ఈ భారీ కర్మగార సాకారానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఈ ప్రాంత ప్రజలు ఎంతగానో రుణపడి ఉంటారన్నారు. ఇంతటి భారీ పరిశ్రమ నిర్మాణం జరగడం వల్ల నియోజకవర్గంతో పాటు చుట్టు ప్రక్కల నియోజకవర్గాలకు కూడా దాదాపు 30,000 పై చిలుకు ఉద్యోగాలు లభ్యమవుతాయని, దీంతో కందుకూరు పారిశ్రామికీకరణలో ప్రథమ స్థానంలో ఉంటుందని ఎమ్మెల్యే ఇంటూరి తెలియజేశారు. ఈ ప్రాజెక్టు త్వరలోనే సాకారం అవుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 9)**

100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా 4

# ప్రభుత్వ ప్రయోజనాలు రైతులకు పూర్తి స్థాయిలో అందేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 9)**





ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు రైతులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా వ్యవసాయ అధికారులకు చెప్పారు. బుధవారం ఆమె పేర్నమిట్టలో పర్యటించి స్థానిక మిరప పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ-పంట నమోదు అయిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ ఈ-పంట నమోదు చేసుకునేలా చూస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు చెప్పారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో మొత్తం రెండు లక్షలా రెండు వేల హెక్టార్లకుగాను లక్షా అరవై తొమ్మిది వేల హెక్టార్లలో సాగు (తరువాయి 4లో...)

# మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పలువురు నివాళి











## ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయడమే ప్రభుత్వం ఉద్దేశ్యం

జిల్లా ప్రజల అవసరాలకు అందుబాటు లోకి రానున్నట్లు కలెక్టర్ వివరించారు. గత నెల సెప్టెంబర్ నెల 20 తేదీ నుంచి ఇసుక కావాల్సిన ప్రజలు శాండ్. ఏపీ.జీవోవి.ఇన్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 10, 287 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం 519 ఆర్డర్స్ బుక్ అయినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, బ్లాక్ మార్కెటింగ్ చేసేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకు 32 కేసులు బుక్ చేసి 8.78 లక్షల రూపాయలు పెనాల్టీ విధించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇసుక కార్యకలాపాలకు సంబంధించి ఫిర్యాదులు చేసేందుకు వినియోగదారుల కోసం 6281799518 ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పిర్యాదులపై వెంటనే పరిష్కారం చూపడం జరుగుచున్నదని కలెక్టర్ వివరించారు. ఇసుకను జిల్లాలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ వివరించారు. ప్రజలు ఎవరూ కూడా ఇసుక కోసం దళారులను ఆశ్రయించవద్దని, ప్రజలందరూ ఏపి శాండ్ పోర్టల్ ద్వారా మాత్రమే ఇసుకను బుక్ చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన మద్యం పాలసీలో భాగముగా ప్రకాశం జిల్లా వ్యాప్తముగా ఈ నెల 1వ తేదీ గజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గజిట్ నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో 171 మద్యం దుకాణంలకు ఈ నెల 1వ నుండి ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ రూపంలో ధరఖాస్తులను స్వీకరించుట జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. విధి విధానాలు అనుసరించి ఒక వ్యక్తి ఎక్కడ నుండి అయిననూ ఎన్ని ధరఖాస్తులను అయిననూ ఒక దుకాణముపై వేయవచ్చు, అదే విధముగా ఒక వ్యక్తి ధరఖాస్తులను ఎన్ని దుకాణములపైన అయిననూ వేయవచ్చు, అదే విధముగా ఒక వ్యక్తి ఎన్ని లైసెన్సులు అయిననూ పొందవచ్చునని కలెక్టర్ వివరించారు. ఈ నెల 16వ తేదీ నుండి 2026 సెప్టెంబర్ 30 వరకు రెండు సంవత్సరాల కాల పరిమితితో లైసెన్సు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో 171 దుకాణాల్లో గీత కార్మికుల కోసం 17 దుకాణాలు కేటాయించవలసి వుందని, వాటికి ప్రత్యేకంగా మార్గదర్శకాలు రావల్సివుందని కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు 1685 దరఖాస్తు రావడం జరిగిందన్నారు. సవరించిన ప్రభుత్వ ఆదేశముల మేరకు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ఈనెల 14వ తేదీన డ్రా తీయుట జరుగుతుందని, డ్రాలో గెలుపొందిన వారు ఈ నెల 16వ తేదీ నుండి నుండి మద్యం దుకాణమును ఏర్పాటు చేసుకొని వ్యాపారమును కొనసాగించవచ్చునని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక రీచ్ లలో వున్న ఇసుక అందరికి అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారిపై మరియు ఇసుకను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా వుంచడం జరుగు చున్నదన్నారు. ఇప్పటి వరకు 70 కేసులను బుక్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు జరిగేలా క్షేత్ర స్థాయిలో టీం లను కూడా ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని ఎస్.పి వివరించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే సంబంధిత వాహనాలను సీజ్ చేయడం, అరెస్ట్ చేయడం, మరలా పట్టుబడితే వారి పై పిడి యాక్ట్ పెట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.

## ప్రభుత్వ ప్రయోజనాలు రైతులకు పూర్తి స్థాయిలో అందేలా చూడాలి



అయినట్లు కలెక్టర్కు వివరించారు. సాగుచేస్తున్న రైతులలో 99 శాతం మంది ఈ-పంట నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రైతుల ఈ- కె.వై.సి. వివరాలను ఈ నెల 10వ తేదీకి పూర్తి చేస్తామని చెప్పారు. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను రాయితీపై అందిస్తున్నట్లు ఆయన వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బహిరంగ మార్కెట్లో ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులతోనూ కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. రైతులందరూ తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేయించుకోవాలని ఆమె చెప్పారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు రైతులకు దక్కుతాయన్నారు. కాగా, తమకు నీటి సమస్య ఉందని, కాలువల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరును రైతులు కోరగా, ఆమె సానుకూలంగా స్పందించారు. అనంతరం నియోజకవర్గస్థాయి వ్యవసాయ పరీక్షా కేంద్రాన్ని కూడా ఆమె సందర్శించారు. ఎరువులు, విత్తనాల నాణ్యతనూ, తేమ శాతాన్ని పరీక్షించే విధానాన్ని గురించి సిబ్బంది ఈ సందర్భంగా కలెక్టరు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏ.డి. రమేష్ బాబు, తహసీల్దార్ ఆదిలక్ష్మి, వ్యవసాయ అధికారి పావని, ఉద్యాన అధికారి ప్రత్యూష, ఇతర అధికారులు ఉన్నారు.

## 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి



జిల్లా అధికారులతో సమావేశమై వంద రోజుల ప్రణాళికల లక్ష్యాల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తీ చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించేందుకు వారం వారం లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ పురోగతి జీరోగా ఉండకూడదని, వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా సంబంధింత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో చూపిన పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. అలాగే హౌసింగ్ శాఖ అధికారులు గృహ నిర్మాణాల పురోగతిపై దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, మత్స్య శాఖ జేడి చంద్రశేఖర్, పశు సం వర్ధక శాఖ జేడి డాక్టర్ బేబి రాణి, డిఆర్డిఏ పిడి వసు ంధ ర, మెప్మ పిడి రవి కుమార్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పిడి మాధురి, ఎపిఎంఐపి పిడి రమణ, డిపిఒ వెంకట నాయుడు, డిటీసి సుశీల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్, ఆర్అండ్‌బి ఎస్ఈ దేవానందం, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్పోర్ట్స్ క్యాంప్ ఇన్‌డోర్ హాల్ ప్రారంభం







పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని కోరారు. అనంతరం డీటీసీ చుట్టూ వున్న పరిసర ప్రాంతాలను, అక్కడ మౌలిక వసతులను, సౌకర్యాలను, క్లాస్ రూమ్స్, పరేడ్ గ్రౌండ్ ను ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. సిబ్బంది వివరాలు, వారి విధి నిర్వహణ, పనితీరు గురించి ఎస్పీ గారికి వివరించారు. ఇప్పటి వరకు ఎంత మంది శిక్షణ తీసుకున్నది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, శిక్షణా కేంద్రం పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ రేణుకా అభిరాంరెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలు




(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 9)

కంభం పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నేషనల్ హైవే కి సంబంధించిన క్రేన్ ముందు వెళ్తుండగా ఓ ఆటో వెనుకనుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న జంగంగుంట్ల నివాసులు సత్యనారాయణ, రమాదేవి అనే భార్యాభర్తలకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పోలీసుల సహాయంతో చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రమాదేవి అనే మహిళకు కాలికి గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్టోబర్ 11వ తేదీ వరకు దరఖాస్తులకు ఆహ్వానం

### సీఐ కొండారెడ్డి

(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 9)



నూతన మద్యం షాపుల దుకాణాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అక్టోబర్ 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చని కంభం సర్కిల్ ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు రోజుల పాటు గడువు పెంచుతూ ఉత్తర్వులను జారీ చేసిందని ఆయన తెలిపారు. 12వ తేదీన దరఖాస్తులను పరిశీలించి 14వ తేదీ లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలు కేటాయింపులు జరుగుతాయన్నారు. 16వ తేదీ నుంచి నూతన మద్యం పాలసీ ప్రారంభమవుతుందని సిఐ కొండారెడ్డి చెప్పారు. దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకునేందుకు మీ స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో కానీ ఆన్లైన్లో కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుడు రూ.2 లక్షలు డిడి తీయవలసి ఉంటుందని సీఐ కొండారెడ్డి తెలిపారు..

## కంభంలో ఘనంగా ఎమ్మెల్యే ముత్తుముల పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 9)

గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ కంభం మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు, కేతం శ్రీనివాసులు (ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ)ఆధ్వర్యంలో కంభం పట్టణంలోని కందులాపురం సెంటరులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర వైభవంగా టపాసులు పేల్చి కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటి పుట్టినరోజు కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీఎత్తున పాల్గొన్నారు.

## పార్వతమ్మకు కాకాణి నివాళి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 9)

ఇటీవల మృతి చెందిన మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ శాసనసభ్యురాలు, ఒంగోలు పార్లమెంట్ సభ్యురాలు మాగుంట శ్రీనివాసులురెడ్డి వదిన, స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ ఉత్తర క్రియల్లో ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.



## వాకాను పరామర్శించిన సైదా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 9)

మద్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డిని బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పరామర్శించారు వాకా వెంకటరెడ్డి మాతృమూర్తి కోటమ్మ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించారు. ఈ సందర్భంగా సైదా మద్రిపూడి మండలంలోని గుండ్లసముద్రం గ్రామానికి వెళ్లి ఎంపీపీ వాకా వెంకటరెడ్డిని పరామర్శించి, తన సానుభూతిని తెలిపారు వాకాను పరామర్శించిన వారిలో సైదాతో పాటు సంతనూతలపాడు నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాలపర్తి వి.జేష్ రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె వెంకటకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## మాగుంట పార్వతమ్మకు కాకాణి నివాళి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 9)

ఇటీవల మృతి చెందిన మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ సభ్యురాలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి వదిన, స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ ఉత్తర క్రియల్లో, ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

## ఉద్యాన పంటల పై రైతులకు శిక్షణ కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, అక్టోబర్ 9)

మండలంలోని వై చెర్లోపల్లె, చిలకచెర్ల గూడెం గ్రామలలో వ్యవసాయ శాఖ, జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్కే వివై-ఆర్ఏఎఫ్ఏఏఆర్ పథకము 2024-25 క్రింద రైతు సేవా కేంద్ర పరిధిలో రైతులకు వ్యవసాయ, ఉద్యాన పంటలలో రైతులు చేపట్టవలసిన పద్ధతులపై శిక్షణా కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు ఈ పంట ప్రాముఖ్యత గురించి వివరించారు. డి.ఆర్.సి.వ్యవసాయ అధికారి వి.వి.శేషమ్మ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు సాంకేతిక సమాచారం పై అవగాహన కల్పించుకొని వ్యవసాయం చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని తెలియజేశారు. కంది,మిరప,పొగాకు పంటలలో రైతులు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. సి.యల్.యస్.యాప్ మరియు యన్ పి.యస్.యస్ యాప్ గురించి వివరించారు. అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించిన శిక్షణా కరదీపికను రైతులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో విఎస్ఏ షాద్రాకబాబు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ఎస్ఐ మాధవరావు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 9)

మండలంలోని వేములపాడు గ్రామం నందు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హనుమంతునిపాడు ఎస్సై కే మాధవరావు హెచ్చరించారు. వేములపాడు క్రాస్ రోడ్డు ,వేములపాడు గ్రామం నందు వాహనదారులను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను ఎస్సై కే మాధవరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటుచేసుకొనే అవకాశం ఉందని, మద్యం తాగి వాహనాలు పట్టుబడితే రూ.5,000లు జరిమానా విధిస్తామన్నారు.

# అపరిచితుల కాల్స్ వస్తే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, అక్టోబర్ 9)

ఒంగోలు రూరల్ సర్కిల్ ఆఫీస్ ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఉత్తర్వులు మేరకు ఈ నెల 20వ తేదీ దొడ్డవరపాడు గ్రామానికి చెందిన బెజవాడ శ్రీరామూర్తి అను అతని పంచాయితీలో 7.5 లక్షల వరకు అవినీతి చేశాడని, ఎంతోమంది పొలాలు ఆక్రమించి, పాస్ బుక్కులు తయారు చేసుకొన్నాడని, ఆ గ్రామపంచాయతీలో సుమారు 2 కోట్ల వరకు అవినీతి చేశాడని, సైబర్ నేరస్తులు తాము డీజీపీ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నామని, అక్కడ విషయాలన్నీ మాకు తెలుసు, పాత ఎస్పీ కూడా మాకు క్లోజ్, 10 లక్షలు ఇస్తే నీ మీద ఎటువంటి కేసు లేకుండా చేస్తామని ఫిర్యాదుదారుడైన శ్రీ రామూర్తిని డిమాండ్ చేసినట్లు, అతని మీద కేసు లేకుండా చేస్తాము అని బెదిరించినట్లు, ఫిర్యాదిని అతని భార్యని బెదిరించి, ఫిర్యాదు వద్ద నుండి, రూ.10,000 ఫోన్పే ద్వారా కొట్టించుకున్నారు. అంతట ఈ విషయం మీద ఫిర్యాదారుడు ఈ విషయమై జిల్లా ఎస్పీని కలవగా, ఎస్పీ ఆదేశాల మేరకు వెనువెంటనే కేసును రిజిస్టర్ చేసి, దర్యాప్తు ప్రారంభించడం అయిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒంగోలు రూరల్ సర్కిల్. ఎన్. శ్రీకాంత్ బాబు తెలిపారు. ఈ విధంగా ఎవరైనా అపరిచితులు మీకు ఫోన్ చేసి మేము "డిజిపి ఆఫీస్" నుంచి మాట్లాడుతున్నాము మేము "సిబిఐ ఆఫీస్" నుంచి మాట్లాడుతున్నాము మేము బెంగళూరు "కమిషనరేట్" నుంచి మాట్లాడుతున్నాము. మీ వాళ్ళు మా దగ్గర అరెస్టయి ఉన్నారు. మీ వాళ్ళు పలానా కేసులో ఇరుక్కున్నారు, మీరు లంచాం తీసుకుని ఉన్నారు, మీ అబ్బాయి దగ్గర డ్రగ్స్ పట్టుకోవడం జరిగింది. మొదలైన వివిధ రకాలు అయిన కారణాలు చూపి మిమ్మల్ని భయపెట్టించే ఫోన్ చేస్తే వారికి స్పందించకండి, వెను వెంటనే మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ని సంప్రదించాలని ఆయన కోరారు. అరెస్టు అయిన ముద్దాయిలను బుధవారం ఒంగోలు స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరు పరిచి, రిమాండుకు పంపడం జరిగిందన్నారు. గతంలో కూడా పై వారి మీద ఈ విధంగానే మోసాలు చేసిన నేర చరిత్ర ఉందన్నారు. వారిపైన పలు స్టేషన్లలో కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

# కనిగిరిలో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్ ఆదేశాలతో వెట్టిచాకిరీ నిర్మూలనకు పోలీస్, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్,కార్మిక, ఆరోగ్య శాఖలు, న్యాయ సేవాధికార సంస్థ,బి.బి ఎ,సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ సమన్వయంతో కనిగిరి సీఐ ఖాజా వలి పర్యవేక్షణలో ఆపరేషన్ స్వేచ్ఛ బుధవారం నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,వెట్టి చాకిరి నిర్మలన పునరావాసం నినాదంతో కనిగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆపరేషన్ స్వేచ్ఛ నిర్వహించారు. హెూటల్స్,ఇటుక బట్టీలు,మెకానిక్ షెడ్స్‌లో తనిఖీలు చేశారు. బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. స్వేచ్ఛ, హక్కులపై అవగాహన కల్పించారు. ఆపరేషన్ స్వేచ్ఛ పేరుతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజావలి తెలిపారు. కర్మాగారాల్లో, వ్యాపార కూడళ్లలో వెట్టిచాకిరికీ గురవుతున్న వారిని గుర్తించి వారికి పునరా వాసం కల్పిస్తామని, వెట్టిచాకిరి చేయిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. మైనర్లను పనిలో పెట్టుకోరాదని, ఇది నేరమని హితవు పలికారు.అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలలను పనుల్లోకి తీసుకుంటే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అని అన్నారు.అనంతరం పౌరులతో ఆపరేషన్ స్వేచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ వైద్యశాల ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సుబ్బయ్య,సిడిపిఓ సరోజిని, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు సుమతి, మల్లేశ్వరి,ధనలక్ష్మి,సార్డ్స్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ సలోమి,మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఐసిడిఎస్ కోఆర్డినేటర్ గంధం శామ్యూల్ గెర్షోమ్, జిఎస్ అండ్ జీడికే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, పురపాలక, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లకు శిక్షణ ఇన్‌ఛార్జి ఎంపీడీవో భాగ్యవతి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 9)

రెండు రోజుల నుంచి ప్రతి గ్రామపంచాయతీ ఉపసర్పంచి ఒక మహిళ ఒక పురుష వార్డు మెంబర్లకు రెండు రోజులు శిక్షణ మార్కాపురం మండల పరిషత్ ఆఫీసు నందు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి ఎంపీడీవో భాగ్యవతి పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు ఓబుల్‌రెడ్డి కిషోర్ గ్రామ పారిశుద్ధ్యం, డెవలప్మెంట్ గురించి దిశా నిర్దేశం చేశారు. వార్డు మెంబర్లకు ఉపసర్పంచ్‌లకు శిక్షణా కార్యక్రమంలో మొదటిరోజు పారిశుధ్యం గ్రామపంచాయతీలలో వార్డు మెంబర్ల ఉపసర్పంచుల పాత్ర పంచాయత్ రాజ్ చట్టం సెక్షన్ 83 నుండి 100, జీవోఎంఎస్ నెంబర్ 138 గురించి 2వ రోజు పంచాయతీల ఆర్థిక వ్యవహారాలు పంచాయతీల పరిధిలో లేఅవుట్స్, నియమ నిబంధనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వీటిలో ఉపసర్పంచ్ వార్డు మెంబర్ల పాత్ర గురించి వారికి శిక్షణలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, డివిజనల్ పంచాయతీ అధికారి వై భాగ్యవతి పాల్గొని పంచాయతీరాజ్ విషయంలో ఈ ప్రభుత్వం చాలా పట్టుదలతో ఉందని నిధులు విడుదల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వలన మీ మౌలిక వసతులు పూర్తిస్థాయిలో పంచాయతీలలో ఏర్పరచడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చివరి రోజైన బుధవారం ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.





# కంది పంటల్లో రైతులకు పొలం బడి పిలుస్తోంది

### ఏఓ వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, అక్టోబర్ 9)

మండలంలోని చిమట, రామాయపాలెం రెండు గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మద్రిపూడి మండల వ్యవసాయ అధికారి సి హెచ్ వెంకటేష్ తెలిపారు. వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. చిమట , రామాయ పాలెం గ్రామాలల్లో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, కంది పంటలల్లో రైతుల తెలిపిన సమస్యలను గుర్తించి పంటలలో వచ్చే కుచ్చు తెగులు నివారణకు ప్రోపర్గేట్ 400 మి. లీ./ ఫెనాజాక్విన్ 500 మీ. లీ /స్పైరొమేసిఫిన్ 240 మీ. లీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలనీ, వేరు కుళ్ళు నివారణకు బ్లైటాక్స్‌ను ఒక లీటర్ నీటిలో 3.0 గ్రా. కలిపి మొదలు బాగా తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు. రైతులకు చీడపీడ నివారణ చర్యలు తెలిపారు. అలాగే వ్యవసాయ, అనుబంధ శాఖలు వారు కూడా సంబంధించిన సమాచారం రైతులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు మహేంద్రాచారి, పశు సంవర్తక శాఖ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## నూతన ఏసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

ఒంగోలు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో 4 స్టార్ లైన్ ఏసీ నూతన బస్సులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు నేటి వరకు 108 కొత్త బస్సులను కొత్తగా కేటాయించడం జరిగిందన్నారు. 22 బస్సులను కొత్తగా ఒంగోలు డిపోకు కేటాయించడం జరిగిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక బస్సు కొన్న పాపాన పోలేదన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత ప్రయాణం అతి త్వరలో ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఆర్ఎం, డీఎం పాల్గొన్నారు.

# సీబీఐ, ఈడీ, కస్టమ్స్, ఏసీబీ అధికారులమని చెప్పి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు



## ప్రజలు నమ్మొద్దు
## జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్

ఫొటో నెం. 18

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 9)**

సీబీఐ, ఈడీ, కస్టమ్స్, ఏసీబీ పోలీసు అధికారులు వీడియో కాల్స్ చేయరు. అసలు వీడియో కాల్స్ ద్వారా అరెస్టు చేయరు. ఆధునిక కాలంలో ఓ వైపు సాంకేతిక సరికొత్తపుంతలు తొక్కుతుంటే మరో వైపు సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారు. 'డిజిటల్ అరెస్ట్' నేరాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. సైబర్ నేరగాళ్ళు చేసే కాల్స్‌కు గురయ్యే డబ్బులను పోగొట్టుకోవద్దు. సోషల్ మీడియా వేదికగా వేధింపులకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముంబై, ఢిల్లీ, చెన్నై, కలకత్తా ప్రాంతాల సీబీఐ పోలీసు అధికారులు అంటూ ఫోన్ చేస్తూ, మీ పేరు పైన విదేశాల నుంచి డ్రగ్స్ వస్తున్నాయని, ఫ్రైస్ లో వచ్చాయని, మత్తు పదార్థాలు రవాణా అవుతున్నాయని, 'మీ ఆధార్ కార్డుతో సిమ్ కొన్నారు. దాన్ని ముంబయిలో మనీ లాండరింగ్ కోసం వాడుకున్నారు' అని బెదిరించడం, మీ సిమ్ ద్వారా ఫైనాన్సియల్ ఫ్రాడ్ జరిగిందని, మీకు అరెస్ట్ వారెంట్ వచ్చిందని, ఏసీబీ అధికారులని మీకు ఆదాయానికి మించిన ఆస్థులు ఉన్నాయని భయభ్రాంతులకు గురిచేస్తూ, అధికారులు, నాయకులను లక్ష్యంగా చేసుకొని కొత్త పంథాలో సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారు. తస్మాత్ జాగ్రత్త అన్నారు. కొత్త వ్యకుల నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ కు రెస్పాండ్ కావద్దు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేసి తాము పోలీసులమనో, దర్యాప్తు అధికారులమనో నమ్మిస్తారు. బ్యాంకు ఖాతా, సిమ్ కార్డు, ఆధార్ కార్డు వంటివి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వినియోగించుకున్నారని బెదిరిస్తారు. విచారణ పూర్తయ్యేంతవరకూ అక్కడి నుంచి కదలటానికి వీల్లేదని కట్టడి చేస్తారు. డబ్బులు చెల్లిస్తే వదిలేస్తామని చెబుతారు. అదే డిజిటల్ అరెస్ట్. వారి ఖాతాలోకి డబ్బులు జమయ్యాక విడిచిపెడతారు. అనామకులు వారు పంపే వెబ్ సైట్స్ లింకులు, ఏపీకే ఫైల్స్ తెరవవద్దన్నారు. వేలల్లో పెట్టుబడులు, లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మవద్దని పోలీసులు సూచించారు. సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినపుడు ఎటువంటి సంకోచం, సందేహాలు పెట్టుకోకుండా ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. సైబర్ క్రైమ్ కంప్లైంట్ గోల్డెన్ హౌర్స్ లో ఫిర్యాదు ఇచ్చినట్లయితే మీ యొక్క అమౌంట్ మీకు రిఫండ్ అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంటుందన్నారు. 1930 హెల్ప్ లైన్ నంబర్ కు 48 గంటలలో ఫిర్యాదు చేస్తేనే పోగొట్టుకున్న నగదును తిరిగి వారి అకౌంట్లులో జమయ్యే విధంగా చేయవచ్చన్నారు. ప్రజలకు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. జిల్లాలో పోలీస్ యంత్రాంగం 24, 7 అందుబాటులో ఉన్నారు. పోలీసులను మీ కుటుంబ సభ్యులవలె భావించి మీ సమస్యలను తెలియపరచి పరిష్కరించుకోవాలని జిల్లా యస్.పి సూచించారు. సైబర్ నేరాలు ఇతర ఆన్లైన్ మోసాల బారిన పడిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సైబర్ మిత్ర వాట్సాప్ నంబరును 9121211100, 1930, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ అయిన సైబర్‌క్రైం.జీవోవి. ఇన్‌లకు ఫిర్యాదు చేయాలని, తద్వారా సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవచ్చునని తెలిపారు.

# కరేడు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి సన్నిధిలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 9)**

7వ రోజు మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అలంకరణతో ఉదయం 9 గంటలకు కరేడు గ్రామ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి సన్నిధిలో జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 60 మందికిపైగా ఐదేళ్ల పిల్లలు అక్షరాభ్యాసం చేయించుకోవడం జరిగింది. పూజారులతోపాటు కరేడు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు కూడా విరివిగా పాల్గొన్నారు. అక్షరాభ్యాసం చేయించుకున్న పిల్లలకు పలక బలపం అందించిన జీఎస్ఎస్‌టీ స్కూల్స్ కరస్పాండెంట్ సూరా రామచంద్రారెడ్డి, వారి కుమారుడు నాగార్జున రెడ్డి, గ్రామ నాయకులు సుంకర చెంచురామిరెడ్డి, కేశవరపు జాలి రెడ్డి, వెంకట శేషమ్మ పాల్గొన్నారు. అక్షరాభ్యాస కార్యక్రమ సరస్వతి దేవి పూల అలంకరణను విడవల్లి సాయికుమార్, దివిజ దంపతులు చేయించడం జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ వారు అక్షరాభ్యాసం చేయించుకున్న పిల్లలకు ఆశీస్సులు, పాల్గొన్న వారి తల్లిదండ్రులకు, దాతలకు, గ్రామ పెద్దలకు అభినందనలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే ముత్తుముల జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన ముస్లిం మైనార్టీలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 9)**

కంభం గ్రామపంచాయతీ పరిధిలోని జుమ్మా మసీద్ సెంటర్లో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాక కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) ఆధ్వర్యంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పటాన్ నాగూర్ అలీ ఖాన్. జనసేన మండల అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్. ఖాదర్. జిలాని. సయ్యద్ ఖాసిం. వేల్పుల భూపాల్. పాండు. సయ్యద్ సాయీమ్ బాషా. రావూరి స్వామి. షేక్ ఫయాజ్. పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంభం పంచాయతీ ఈఓ దేవరశెట్టి బ్రహ్మయ్యకు సన్మానం

**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 9)**



కంభం గ్రామ పంచాయతీ నుంచి ఈవోపీఆర్డిగా కొమరోలు వెళ్తున్న కంభం పంచాయతీ ఈఓ దేవరశెట్టి బ్రహ్మయ్యను ఘనంగా కంభం సర్పంచ్ బోదయ్య సన్మానించారు. కంభం గ్రామ పంచాయతీ ఈఓగా నిధులు నిర్వహిస్తున్న దేవరశెట్టి బ్రహ్మయ్య ఇటీవల జరిగిన సాధారణ బదిలీల సందర్భంగా బ్రహ్మయ్యను కొమరోలు మండలం ఈఓపీఆర్‌డి గా బదిలీ కావడంతో కంభం సర్పంచ్ పల్నాటి. బోదయ్య ఆధ్వర్యంలో ఘనగా సన్మానించారు. సర్పంచ్ బోదయ్య మాట్లాడుతూ ఈవో బ్రహ్మయ్య పంచాయతీ పరిధిలో వచ్చే పనులు ఆలస్యం లేకుండా వెంటనే పూర్తి అయేలా చేసేవారని, అలాగే ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేవారని, పంచాయతీ వర్కర్లకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తన వంతు సహాయ పడేవాడని ఇటువంటి ఆఫీసర్ బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమన్నారు. ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ తన వృత్తిలో అందరికీ సాధ్యమైనంత వరకు న్యాయం చేశారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కంభం ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, టిడిపి నాయకులు కొత్తపల్లి శ్రీను, కంభం ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం,జనసేన పార్టీ అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్, కంభం డాక్టర్. గఫార్, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కంభం సచివాలయ, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ముత్తుముల పుట్టినరోజు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 9)**

ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని బుధవారం గిద్దలూర్ పట్టణంలో టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుతూ ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వలసాని వెంకటేశ్వర్లు ,గుమ్మా శ్రీనివాస్ యాదవ్ పండు ,పెసల రమంజి ,పాల్ల శివ, శ్రీను, పిక్కిలి శ్రీను ,సుబ్బారాయుడు, ప్రభాకర్ , మౌలానా ,యకంటి సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్‌ను పరిశీలించిన కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 9)**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఈ క్రాప్ నమోదును కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. రైతులు భూములలో సాగుచేసిన పంట వివరాలను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, ఏఓ జనులద్దిన్, ఇంచార్జి ఆర్ఐ కె సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 9)**



కనిగిరి మున్సిపాలిటీలోని సుదూర ప్రాంతాలు అభివృద్ధి చేయుటకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి పట్టణంలోని 11 వ వార్డు సూర పాపి రెడ్డి కాలనీలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించి, ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోగా వార్డ్ లో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి విషసర్పాలుతో ఇబ్బంది పడుతున్నామని చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన పిచ్చి మొక్కలను జేసీబి ద్వారా తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ లోని సుదూర ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధి చేయుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరావు సానిటరీ ఇన్స్‌పెక్టర్ నాయిబ్ రసూల్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 9)**

పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పర్యాటక రంగ సిబ్బందికి మాచర్ల ఎమ్మెల్యే సూచించారు. బుధవారం రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పర్యటించారు. ఎత్తిపోతల జలపాతంను పరిశీలించి సందర్శకులతో పర్యాటక రంగ అధికారులు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి సముదాయాలను ఎమ్మెల్యే జూలకంటి పరిశీలించారు. క్యాంటీన్‌లో సౌకర్యాల గురించి ఆహార పదార్థాల నిల్వలు నాణ్యతలను ఎమ్మెల్యే పరిశీలించారు.

# వేమిరెడ్డి దంపతులు వస్త్రాలు బహూకరణ అభినందించిన టిటిడి సిబ్బంది

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 9)**

ప్రపంచవ్యాప్తంగా పేరుపొంది ఆంధ్ర రాష్ట్రంలో నెలకొన్న తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా పాల్గొన్న సిబ్బందికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి ఉచితంగా దుస్తులు బహూకరించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పాల్గొన్న నాలుగు వేల మంది టీటీడీ సిబ్బందికి ఉచితంగా వీరు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిటిడి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి శ్యామలరావు, అదనపు కార్యనిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి మాట్లాడుతూ శ్రీవారి పై అభిమానంతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. వారికి శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.

# బీసీ కుల గణన నినాదంతో దద్దరిల్లిన విజయవాడ

## ఒంగోలు నుండి ధర్నాలో పాల్గొన్న ఏపీ బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజున విజయవాడలో తలపెట్టిన బీసీ కులగణన తియ్యాలి వారి వాట వారికి ఇవ్వాలి.అన్ని రాష్ట్రల్లో ఉన్నటువంటి అన్ని బీసీ సంఘా నాయకులు తో పోటెత్తిన బీసీ వర్గాలు,ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని బీసీ కులగణన తియ్యని పక్షంలో మీ కుర్చీలు కాళీ చేపిస్తామని. ఈ రాష్ట్రంలో మేము 60 శాతం ఉంటే 35 శాతం స్థానిక సంస్థలు ఇస్తానని బూటక మాటలు నమ్మమని తెలుగుదేశం ప్రభుత్వానికి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన చేసి వారి వాటా వారికి ఇవ్వాలని లేని పక్షంలో 2024లో జగన్‌కి పట్టిన గతే చంద్రబాబు నాయుడుకి పడుతుందని.2029లో బీసీ దళిత బహుజనులతో కలిసి ఈ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ ద్వారా బీసీ బహుజన రాజ్యాన్ని స్థాపిస్తామని.బీసీ సంఘ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు బీఎస్పీ పార్టీ సెంట్రల్ కో-ఆర్డినేటర్ బాలయ్య ,బీఎస్పీ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ జె.పూర్ణచంద్రరావు , బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి ,బీఎస్పీ పార్టీ మాజీ ఎమ్మెల్యే లక్కే రాజారావు ,బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రతినిధి వందన కుమార్ ,ఏపీ బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ, బిఎస్పి పార్టీ ప్రకాశం జిల్లా తాటిపర్తి వెంకటస్వామి , ప్రముఖ బీసీ సీనియర్ నాయకులు వైకే , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు గారు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరం మల్లికార్జున గారు,బీసీ చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు బీసీ రమణ ,ఓ.పి.డి.ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల సుధాకర్ ,ప్రముఖ బీసీ నాయకులు అంపవతి గోవింద్ ,ప్రముఖ బీసీ నాయకులు ఉప్పాల మురళి గౌడ్ గారు,ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.కనకారావు ,ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షరపు సూరిబాబు ,ఏపీ నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి ఉమామహేశ్వర రావు ,మంగళ మహాసభ జాతీయ హరిప్రసాద్ మంగలి గారు,విజయవాడ నాయిబ్రాహ్మణ ప్రముఖ పెద్దలు దాలిపత్రి ధనమంత్రి, రాష్ట్రంలో ఉన్నటువంటి 175 నియోజకవర్గాల ఉన్న బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గత 40 సంవత్సరాల నుంచి బీసీ సంఘాల్లో పని చేసినటువంటి ప్రముఖ న్యాయవాది రాష్ట్ర నూర్ భాషా సంఘం ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ పార్టీలో చేరటం జరిగింది. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి చంద్రబాబు నాయుడు చేతిలో, పది సంవత్సరాల నుంచి జగన్ చేతిలో మోసపోతున్న బీసీలరా మేలుకోండి. మన సీట్లో మనమే నిలబడదాం, మన ఓట్లు మనమే వేసుకుందాం అని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి మాట్లాడుతూ అజీజ్ గారు మా పార్టీలోకి రావడం చాలా సంతోషమని,అజీజ్ గారిని ప్రకాశం బీఎస్పీ పార్టీ ఇంచార్జి గాను మరియు మార్కాపురం నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్తున్నామని తెలియజేయడం జరిగింది.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజా కార్యక్రమాలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 9)

కనిగిరి రామాలయం వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా బుధవారం మూలా నక్షత్రం ఉదయం 9 గంటల 10నిమిషముల శుభలగ్నమున గర్భాలయము, అంతరాలయముల ధర్వాజములను నిలబెట్టు కార్యక్రమం వేద పండితులు పూజా కార్యక్రమములు నిర్వహించారు. మహిళా భక్తులు తొలుత ఆలయ స్తంభములు, శిలలు, పూజించారు. శ్రీ వాసవీ మాత కీర్తనలతో అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ గౌరవాధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు , అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కొలిపర్తి వెంకటస్వామి ట్రెజరర్ బచ్చు వెంకట రమేష్ సంయుక్త కార్యదర్శి కోటకొండలు సంయుక్త ట్రెజరర్ నార్లపాటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద శెట్టి వెలుగూరి చంద్రశేఖర్, వాసవి సంఘం కార్య నిర్వహణ సభ్యులు, వాసవి మహిళా విభాగ భక్తులు అందరూ పాల్గొని కార్యక్రమంలో జయప్రదం చేశారు.

## ఎన్‌హెచ్ 544డి రోడ్డు విస్తరణ పనుల నివేదిక రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుగ్గ - కైప - గిద్దలూరు సెక్షన్ ఎన్‌హెచ్ 544డి రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్ట్ నివేదికను సమగ్రంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ఎన్.హెచ్.ఏ.ఐ, ఆర్ అండ్ బి, ఆర్.డబ్ల్యూఎస్., వ్యవసాయ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర అధికారులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుగ్గ - కైప - గిద్దలూరు సెక్షన్ %చీ౎ 544ణ% రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్ట్ నివేదికపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ గురించి వివరిస్తూ ఈ ప్రాజెక్ కు సంబంధించి ప్రకాశం జిల్లా పరిధిలో 24.028 కి.మీ వుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బుగ్గ - కైప - గిద్దలూరు సెక్షన్ %చీ౎ 544ణ% రోడ్డు విస్తరణ పనుల ప్రాజెక్ట్ కు సంబంధించి సంబంధిత అధికారులు జాయింట్ పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పిడి పద్మ, ఆర్ అండ్ బి ఎస్‌ఈ దేవానందం, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలశస్థాపన పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 9)

మండల పరిధిలోని విజయపురి సౌత్‌లోని శ్రీ సీతారామ ఆలయ గోపుర శిఖర కలశ స్థాపన పూజా కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి దంపతులు పాల్గొన్నారు. బుధవారం నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బ్రహ్మానందరెడ్డి దంపతులను వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 9)



ప్రభుత్వం కరువు మండలాల్లో హనుమంతుడుపాడు మండలాన్ని చేర్చి కరువు మండలంగా ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. వర్షపాతాన్ని పరిశీలించిన పంట పొలాలు పరిశీలించిన మండలంలో ఎక్కడా కూడా వ్యవసాయ పంటలు సకాలంలో సాగు జరగలేదని, సరైన వర్షపాతం కూడా నమోదు కాలేదని తెలిపారు. ఈ కాలంలో ఇంతవరకు ఏ ఒక్క చెరువుకు నీళ్లు వచ్చిన పరిస్థితి లేదని చెరువుల కింద సాగు ఎక్కడ జరగలేదని, ప్రధానంగా నందనవనం హాజీపురం లాంటి పెద్ద చెరువుల కింద కూడా వ్యవసాయం ప్రారంభం కాలేదన్నారు చెరువుల్లో నీళ్లు లేకపోవడం భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోర్లలో సైతం సరేగానీలు లేకపోవడం వల్ల బోర్ల కింద వ్యవసాయం సాగు కూడా చేపట్టడం కష్టంగా మారిందన్నారు మండలంలో నిమ్మ సాగు కొనసాగుతున్నప్పటికీ అనేక గ్రామాలలో నిమ్మ తోటలు సైతం ఎండిపోయాయని సహజంగా వేసేటువంటి మెట్ట పంటలైన కంది బొబ్బర్లు అలసంద మినుములు సజ్జ జొన్న లాంటి పంటలు సైతం సాగుకు నోచుకోలేని పరిస్థితి వచ్చిందని సకాలంలో వర్షాలు పడి దుక్కులు దున్ని విత్తనం వేసే పరిస్థితి ఈ సంవత్సరం లేకపోవడం వల్ల వ్యవసాయం పూర్తిగా దివాలా తీసే పరిస్థితి దాపురించిందన్నారు వ్యవసాయంపై ఆధారపడి బతికేటువంటి వ్యవసాయ కూలీలు ఉపాధి పనులు అయిపోతున్నదని సుదూర ప్రాంతాలకు కూలి పనుల కొరకు వలసలు పోతున్నారని తెలిపారు రైతుల రుణాలు రీ షెడ్యూలు చేయాలని వ్యవసాయ కూలీలకు ఉపాధి నిధులు సిమెంటు పనులకు కేటాయించకుండా కూలీలకు ఉపాధి కల్పించే పనులు చేపట్టాలని గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని మండలాన్ని ప్రత్యేక కరువు కింద కేటాయించి అభివృద్ధి నిధులు విడుదల చేయాలని ఈ నిధులు వ్యవసాయ కూలీలను రైతులను ఆదుకునే విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

## ముంపు గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 9)

కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామాలలో ఒకటైన అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ వాసులు బుధవారం ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా నేతృత్వంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) టి.వి సునీల్ కుమార్‌ను కలిశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలు, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన పలువురికి నివేశ స్థలాలకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేసి, ముంపు గ్రామ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

## జనంగుంట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 9)

కంభం పట్టణం అంకాలమ్మ వీధి కి చెందిన కొప్పుల వెంకట సాయి (27)అనే యువకుడికి జంగంగుంట్ల గ్రామ సమీపంలో మార్కాపురం నుండి కంభంకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయలతో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అందుబాటులో నగర ప్రజలకు వెంచర్ సౌకర్యం

### సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నగర ప్రజలకు విజ్ఞప్తి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 9)

నెల్లూరు పట్టణ ప్రజలకు అందుబాటులో డ్రీమ్ స్పేస్ ఇన్ఫ్రా డవలర్ సర్వే ఆధ్వర్యంలో నూతన వెంచర్ ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం రేపాల పంచాయతీ పరిధిలోని అన్ని అనుములతో కలిగిన బ్రోచర్ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 4 అడుగుల వెడల్పు బీట్ రోడ్డు లేఔట్ లో కూడిన కాంపౌండ్ నోటా అనుమతులతో అన్ని సకల సౌకర్యాలు కల్పిస్తూ అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ప్లాట్ కొనేవారికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా 24 గంటలు సెక్యూరిటీ సౌకర్యం విద్యుత్తు మిగతా సౌకర్యాలతోటి అన్ని అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. శ్రీ భగవాన్ ప్లాటినం సిటీ లేఔట్ నందు ప్లాట్ తీసుకున్న వారికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని విధాల అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ ప్లాటును సందర్శించి ప్లాటును అతి త్వరగా బుక్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



శ్రీ సరస్వతి దేవి అలంకారంతో అమ్మవారు
చిన్నారులకు సరస్వతి పూజ నిర్వహించిన ఋత్వికులు
కూచిపూడి నృత్యంతో అలరించిన చిన్నారులు
విశేష పూజలు నిర్వహించిన
మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు










(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 9)

దసరా దేవి నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు ఏడవ రోజు బుధవారం నిత్య పూజలు అలంకారాలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు శ్రీ సరస్వతి దేవి తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులు సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరిదేవిని, పార్వతి దేవి అమ్మవారిని శిద్దా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. మూలా నక్షత్రం సందర్భంగా చిన్నారులకు సరస్వతి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. చీమకుర్తి నటరాజ డ్యాన్స్ అకాడమీకి చెందిన చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. శ్రీ వాసవి అమ్మవారికి విశేష పూజలు, పంచామృత సుగంధ ద్రవ్యాలు, అభిషేకాలు, శ్రీ చక్రార్చన, ఉభయదాతలతో వాసవి మహిళలచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, శ్రీ నగరేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేక పూజా కార్యక్రమం, శ్రీ చక్రార్చన నవావరణ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు కనక దుర్గాదేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

జిల్లాలో రౌడీయిజ చేస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ రౌడీ మూకలకు హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన ఒంగోలు సీతారామపురంకు చెందిన దనిశెట్టి జానకి రామ్ పై మున్సిపల్ ఆఫీసు దగ్గరలో పూజారి దేవ, ఆవుల అనీల్ చిన్నోడు (డేవిడ్ బిల్లా), శివ అను వారు దాడి చేసిన సంఘటన, 8వ తేదీన ఉంగరాల సాయి కృష్ణ అను అతని పై హరీష్, జాన్సన్, అగస్టీన్ అను వారు సాయికృష్ణ పై దాడిచేసిన సంఘటనలోను అందరిపై ఒంగోలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో హత్యాయత్నం, వివిధ సెక్షన్లు క్రింద కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపటం జరిగిందన్నారు. జిల్లాలో రౌడీ కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీయిజంతో చేసిన చిన్న సంఘటనైనా తీవ్రంగా పరిగణించి వారిపై కఠిన చర్యలు తీసుకోవటం, రౌడీ షీట్లు ఓపెన్ చేయటం జరుగుతుందన్నారు. తదనంతరం వారి పై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని హెచ్చరించారు. ఒంగోలు నగరంలో పాత మార్కెట్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన సంఘటనపై గతంలోని మూత్రం పోసిన కేసులోని ముద్దాయిలకు, బెయిల్ పై బయటకు వచ్చిన వారి పై కేసుల నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా బెయిల్ పై బయట ఉన్నవారికి బెయిల్ రద్దు చేయుటకు ప్రతిపాదనలు పంపించాలని, మిగతా వారి పై రౌడీషీట్ ఓపెన్ చేయాలని, పీడీ యాక్ట్‌కు కూడా ప్రతిపాదనలు పంపించాలని ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజుకి జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యల్లో పాల్గొంటే సహించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. రౌడీయిజం మానుకొని, కుటుంబంతో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అదే విధంగా చీమకుర్తి గ్రానైట్ కి సంబంధించి వచ్చిన ఫోన్ కాల్ ఆడియో విషయంలో విచారణ చేసి ఒంగోలుకు చెందిన కాండ్ర శ్రీకాంత్ మీద 126 బిఎన్ఎస్ఎస్ ప్రకారం బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు.

# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మేకపాటి



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 9)

మండల పరిధిలోని మడపల్లిలో వైఎస్సార్సీపీ నాయకులు పూనూరు మాలకొండారెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం మడపల్లిలో నూతన గృహప్రవేశ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి పూనూరు మాలకొండారెడ్డి తోమాటి విజయభాస్కర్ రెడ్డి మండల అధ్యక్షులు యనమదల సర్పంచి నోటి సుందరయ్య ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు కుటుంబసభ్యులకు అభినందనలు తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

# ఎంపీ మాగుంట పర్యటన వివరాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)




ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 10వ తేదీ జరిగే పర్యటన కార్యక్రమాలు ఎంపీ కార్యలయం బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. సాయంత్రం 5గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. సాయంత్రం 7గంటలకు ఒంగోలులో కొత్తపట్నం బస్సు స్టాండ్ వద్ద నున్న శ్రీ గంగాపార్వతీ సమేత రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవి నవరాత్రుల సందర్బంగా జరుగు పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 07.30 గంటలకు ఒంగోలులో గంటాపాలెంలోనున్న శ్రీ పార్వతమ్మవారి దేవస్థానంలో దేవి నవరాత్రుల సందర్బంగా జరుగు పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 08.00 గంటలకు ఒంగోలులో బాలాజిరావుపేటలోని శ్రీ పోలేరమ్మతల్లి వారి దేవస్థానంలో దేవి నవరాత్రుల సందర్బంగా జరుగు పూజా కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సాయంత్రం 08.30 ఒంగోలులో కొత్తపట్నం బస్సు స్టాండ్ రోడ్డులో నున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దేవి నవరాత్రుల సందర్బంగా జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

# రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌కు ఘన స్వాగతం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 9)

రాష్ట్ర టిడ్కో ఛైర్మన్, జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిక్కో ఛైర్మన్ గా ఎన్నికైన తర్వాత మొదటిసారి నెల్లూరు జిల్లా కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నేత, ఏఎస్ పేట మడలం కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేములపాటి అజయ్ కుమార్ సేవలు గుర్తించి ఆయనకు మంచి పదవిని పార్టీ అప్పగించిందని తెలిపారు. ఈ పదవిని సమర్థవంతంగా నిర్వహించగల శక్తి వేములపాటి అజయ్ కుమార్‌కి ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ టిడ్కో ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్య మన్నారు. ఇప్పటికే నిర్మించిన ఇళ్లపరిసర ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదన్న సంకల్పంతో వేములపాటి అజయ్ కుమార్ ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారని తెలిపారు. అజయ్‌కుమార్‌ను సయ్యద్ అక్బర్ బాషా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు భాను చంద్ర, యూ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com